విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

రమణమూర్తి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-ఏలూరు: విద్యార్థి ఉద్యమనేతగా, పాత్రికేయునిగా టీఎస్వీ రమణ మూర్తి సేవలు చిరస్మరణీయమని వక్తలు నివాళులర్పించారు. టీఎస్వీ రమణమూర్తి 7వ వర్ధంతి ఆదివారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. రమణ మూర్తి చిత్రపటానికి సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ సోమ సుందర్ మాట్లాడుతూ 70, 80వ దశకాల్లో ఏలూరు కేంద్రంగా వామపక్ష విద్యార్థి ఉద్యమ కార్యకర్తగా రమణమూర్తి క్రియాశీలకంగా పాల్గొన్నాడని తెలిపారు. బాపిరాజు ధర్మ సంస్థ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలంటూ 70 రోజులు పాటు జరిగిన ఉద్యమంలో రమణ చురుకైన పాత్ర పోషించారన్నారు. ఇంటర్ వరకు బాలికలకు ఉచిత విద్య కావాలని, ఎస్సీ, బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం జరిగిన పోరాటాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. పత్రికా రంగంలో సైతం తనదైన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఏపీయూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆంజనేయులు మాట్లాడుతూ ఒక మంచి స్నేహితుడిగా, పట్టుదల, నిబద్ధత కలిగిన వ్యక్తిగా రమణమూర్తి గుర్తుండి పోతాడన్నారు. హైదరాబాదులోని పత్రికల్లో పాత్రికేయునిగా పనిచేస్తూ వృత్తిలో రాణించారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ వామపక్ష విద్యార్థి ఉద్యమంలో పత్రికా రంగంలో సేవలందించిన రమణమూర్తి ఆశయాలను సాధించడానికి నేటి తరం కృషి చేయాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థి నాయకులు రమణ మూర్తి పోరాట స్ఫూర్తితో విద్యార్థి సంఘం వారి సమస్యల పైన హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పీపీ శాస్త్రి, కడుపు కన్నయ్య, ఆర్.ఎస్. దాంగే, పి. కన్నబాబు, అడబాల రవి, పి. లక్ష్మి పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరంపై దాడులు

విశాలాంధ్ర-నూజివీడు టౌన్ : కోడిపందేల స్థావరాలపై దాడిచేసి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుండి రూ.7850 నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ ఐ టీ రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు రూరల్ పరిధిలో గల రామన్నగూడెం గ్రామంలో కోడిపందేలు నిర్వహిస్తున్న ప్రాంతంలో దాడులు నిర్వహించామన్నారు. ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి, నగదు, చనిపోయిన 3 కోడిపుంజులను, 2 కోడి కత్తులను, 21 ద్విచక్ర వాహ నాలను స్వాధీనం చేసుకుని రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని ఎస్ ఐ తెలిపారు.

నిమ్మ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-పెదవేగి: నిమ్మ రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని వేగివాడలో రైతు సంఘం నాయకులు పర్యటించి నిమ్మ తోటలను పరిశీలించారు. నిమ్మ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనేక సమస్యలను రైతులు రైతు సంఘం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. నిమ్మ రైతులు షేక్ మస్తాన్, ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని విధుల నుంచి తొలగించాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం ఫైర్ కానిస్టేబుల్ ఏలేటి సాగర్‌ను అదే శాఖలో పనిచేస్తున్న ఎస్ఐ రామారావు కులం పేరుతో దూషించి అవమానించారనీ, వారిని తక్షణమే విధులు నుండి తొలగించి, అరెస్టు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తనతో పనిచేస్తున్న ఉద్యోగులతో సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలే గాని సాటి ఉద్యోగపై ఈ విధంగా ప్రవర్తించడం క్రూరమైన చర్య అని విమర్శించారు. సాగర్‌కు న్యాయం జరిగే వరకు దళిత ప్రజా సంఘాలతో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని చేస్తామని హెచ్చరించారు.

సంస్కృతి, సంప్రదాయాలను ఆచరించాలి

విశాలాంధ్ర-పాలకొల్లు: దేశ సంస్కృతి సంప్రదాయాలను అనుసరించి అనాదిగా వస్తున్న ఎన్నో పర్వదినాలను పాటించి ఆచరించాలని పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖా మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు సూచించారు. ఆదివారం పాలకొల్లు మార్కెట్ యార్డ్‌లో పాలకొల్లు నియోజక వర్గం శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం అధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్, ఎమ్మెల్యే డా.నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొలగాని సత్యనారాయణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఇన్‌చార్జ్ ముద్దాడ గణేశ్ భవాని, నాయకులు ఉక్కుసూరి గోపాలకృష్ణ, తానికి జోగేశ్వరరావు, కోడే యుగంధర్, అనేక సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తి ఓటు హక్కు కలిగి ఉండాలి

విశాలాంధ్ర-లింగపాలెం: ప్రతి వ్యక్తి ఓటు హక్కు కలిగి ఉండడం అవసరమని తహసీల్దార్ మురళీకృష్ణ అన్నారు. ఓటర్ల నమోదుకు సంబంధించి ఆదివారం లింగపాలెం మండలంలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి ఓటరును ఆధార్ కు అనుసంధానం చేస్తున్నామని, దీనివల్ల ఒకే వ్యక్తి ఒకే ఓటు కలిగి ఉంటాడని తెలిపారు. అనేక చోట్ల అక్రమంగా ఉన్న ఓట్లను తీసివేయడం జరుగుతుందని ఈయన అన్నారు. అర్హత కలిగిన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, దీనికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు.

ఎంపీపీకి అస్వస్థత

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండల పరిషత్ అధ్యక్షురాలు ముసునూరి వెంకటలక్ష్మి అస్వస్థతకు గురయ్యారు. కాలేయానికి సంబంధించిన సమస్య తలెత్తడంతో విజయవాడలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. ఈమెకు స్టంట్ వేశారు. సకాలంలో వైద్యం అందించడంతో ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. ఎంపీపీ అస్వస్థతకు గుర్యయ్యారని తెలియగానే త్వరగా కోలుకోవాలని అభిమానులు దేవాలయాల్లో, చర్చిల్లో, మసీదుల్లో ప్రార్థనలు చేశారు. అనేకమంది విజయవాడ ఆసుపత్రికి తరలి వెళ్లి ఎంపీపీని పరామర్శించారు.

జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-ముసునూరు: అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 7వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐయార్ల జాతీయ కార్యవర్గ సభ్యుడు వేముల బక్కయ్య కోరారు. ఆదివారం మండలంలోని రమణక్కపేటలో కరపత్రాలు పంపిణీ చేశారు. పి.కృష్ణమాచారి, సువర్ణరాజు, ఎ.వెంకయ్య, అముదాల చినబాబు, వీరాస్వామి, సురేష్, గాలంకి జయరాజు, మాణిక్యం, నక్షత్రం, సరమ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

విశాలాంధ్ర-నూజివీడు: జగన్ అమలు పరిచిన పథకాల కన్నా రద్దు చేసిన పథకాలు ఎక్కువని ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాల్లో మొదటి స్థానంలో జగన్ ప్రభుత్వం ఉంటుం దని నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ముద్దర బోయిన వెంకటేశ్వరరావు విమర్శించారు. నూజివీడు పట్టణంలోని పదో వార్డులో 'మన ఇంటికి మన ముద్దరబోయిన' కార్యక్రమం నిర్వహించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తలపంటి రాజశేఖర్, పట్టణ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ మండా శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ వేమూరి కృష్ణ, మర్ధాపు సుబ్బారావు, గత్తం ఏసు, తులసి శ్రీనివాసరావు, గోళ్ల నాగరాజు, బెల్లంకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి: జయమంగళ

విశాలాంధ్ర-కైకలూరు: ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, కైకలూరు టీడీపీ ఇన్ చార్జి జయమంగళ వెంకటరమణ అన్నారు. ఆదివారం మండలంలోని తామరకొల్లులో వరి పొలాలను పరిశీ లించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పీ రాధాకృష్ణ, ఎంపీటీసీ గంగుల నరసమ్మ, పోతురాజు, పావులూరి ప్రతాప్, గోవిందరాజు పాల్గొన్నారు.

వైయస్ విగ్రహానికి పూలమాలలు

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ముఖ్య మంత్రి జగన్ ప్రజా సంకల్ప యాత్ర చేసి 5 సంవత్సరాలు పూర్తి కావడంతో కొయ్యలగూడెం ప్రధాన సెంటర్‌లోని వైస్సార్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

సీపీఐ మండల సమితి హర్షం

విశాలాంధ్ర-వేలేరుపాడు: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా దేగా ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై వేలేరుపాడు మండల సమితి ఆదివారం ఓ ప్రకటనలో వర్షం వ్యక్తం చేసింది. అనేక ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తూ అంచెలంచెలుగా ప్రభాకర్ పార్టీలో ఉన్నత స్థానానికి ఎదగటం అందరికీ ఆదర్శం అన్నారు. మండలంలో పోలవరం నిర్వాసిల పక్షాన చేసిన అనేక పోరాటాలకు జిల్లా కార్యదర్శిగా ఎంతో సహాయ సహకారాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. నిర్వాసిత సమస్యలు పూర్తిగా తెలిసిన వ్యక్తి రాష్ట్ర కార్యదర్శి వర్గంలో ఉండటం పోలవరం ముంపు ప్రజలకు మరింత అండ చేకూరుతుందన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, మండల కార్యదర్శి బాడిశ రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నెపల్లి సాయిబాబు, ఏపీజీఎస్ జిల్లా కార్యదర్శి కారం దారయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా ప్రసాద్, పిట్టా విరయ్య అభినందనలు తెలిపారు.

మహిళా చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర-ఏలూరు : మహిళా చట్టాలు, బాధితుల పరిహారంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి రాజేశ్వరి అన్నారు. స్థానిక వంగాయగూడెంలో ఉన్న ఆది ఆంధ్ర ప్రైమరీ స్కూల్ ఆవరణలో ఆదివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి అధ్యక్షతన మహిళా చట్టాలు, బాధితుల పరిహారంపై అవగాహన సదస్సును సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాజేశ్వరి మాట్లాడుతూ బాధితుల పరిహారం అనేది కేవలం మహిళకే కాక ఆర్థికంగా వెనుకబడిన ప్రతి ఒక్కరూ దీనికి అర్హులని ఈ అవకాశాన్ని చట్టం కల్పించిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా చట్టాలపై ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చట్టాన్ని అధిక్రమించటమే నేరమవుతుందని, చట్టానికి లోబడి ప్రతి వారు నడుచుకోవాలని తెలియజేశారు. ఈ నెల 12వ తేదీన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో జాతీయలోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, కక్షిదారులు సదవకాశాన్ని వినియోగించుకొని రాజీయోగ్యమైన కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇమ్మానియేల్, ప్యానల్ లాయర్లు టి సుబ్బారావు, మనోహర్, సంగీతరావు, యన్.రాముడు, మల్లేశ్వర రావు, సోషల్ వర్కర్ మేతర అజయ్ బాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి

విశాలాంధ్ర-ఏలూరు: ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఆర్. రవికుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశంలో ఎస్.వెంకటేశ్వర్లు మాట్లా డుతూ మంత్రి, అధికారులు షెడ్యూల్ ప్రకటస్తామని ప్రకటించలేదో వాస్తవ కారణాలు తెలియజేయాలని కోరారు. ప్రభుత్వ చర్యల వల్ల ఈ విద్యాసంవత్సరం అస్తవ్యస్తంగా మారిపోయిందని రోజుకో ప్రకట చేస్తూ ఉపాధ్యాయులను గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.నరసింహారావు, గౌరవాధ్యక్షులు యం.వి. శ్యాంబాబు, సహాధ్యక్షులు బి.సుభాషిణి, కోశాధికారి షేక్ ముస్తఫా అలీ, కార్యదర్శులు బి.వీరకోటి, బి.వి. రవీంద్ర, యన్.రాంబాబు, యస్. సుధారాణి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యం.బేతాళరావు , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.కనకదుర్గ, వి.బి. వి.యస్.సుబ్రహ్మణ్యం, జిల్లా సిపి యస్ కన్వీనర్ కె.కమల్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాంగేయుడు, దేవానంద్, స్వర్ణరేఖ, జిల్లాలోని మండల పట్టణ శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ధర్మకర్తలు కృషి చేయాలి

విశాలాంధ్ర-కలిదిండి: చరిత్రలో నిలిచిపోయే కట్టడ నిర్మాణం సమయంలో ధర్మకర్తలు బాధ్యతతో ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేసి భక్తులచే మన్ననలు పొందాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కలిదిండి శివారు భోగేశ్వర లంకలో కొలువై ఉన్న శ్రీ పార్వతీ సమేత భోగేశ్వర స్వామి ఆలయం నందు ధర్మకర్తల ప్రమాణస్వీకారంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్తలు అయినా చిట్టూరి. వెంకట కృష్ణ ప్రసాద్ (బుజ్జి) చెరుకువాడ. బలరామరాజు, నంబూరి. వెంకట సుబ్రహ్మణ్య భోగరాజు (బాబి) కొల్లాటి. దుర్గా ధనలక్ష్మి, కుసంపూడి. సుబ్బలక్ష్మి, పెరుమాళ్ళ. అచ్చమ్మ, బోల్లా. లక్ష్మీకుమారి లచే ప్రమాణ స్వీకారం చేయించారు. వంశపారంపర్య ధర్మకర్తలు అడవి వెంకట గంగాధర్ శర్మ, కైకలూరు, కలిదిండి ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీలు కనకదుర్గా రాణి, నాగలక్ష్మి, సర్పంచి మసి ముక్కు మారుతి ప్రసన్న, ఏఎంసీ చైర్మన్ బరాల. బ్రహ్మాజీ, ఎన్ వెంకటేశ్వరరావు, సాగి చిన్నబ్బాయి రాజు, బడుపు. రామారావు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులాల అభ్యున్నతే జగన్ లక్ష్యం

విశాలాంధ్ర-తణుకు: బీసీ కులాల అభివృద్ధి సంక్షేమానికై నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అని పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు నియోజకవర్గ శెట్టిబలిజ సంఘ ఆధ్వర్యంలో స్థానిక బాలుర హైస్కూల్ నందు ఆదివారం మంత్రి కారుమూరికి ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం నుండి రాజ్యసభకు మొట్టమొదటిసారిగా బీసీలను పంపిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. గత పాలకుల హయాంలో విద్యాపరంగా రాష్ట్రం దేశంలో 14వ స్థానంలో ఉండేదని గత మూడేళ్ల నుండి విద్యారంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పుల కారణంగా నేడు దేశంలో రాష్ట్రం రెండో స్థానానికి ఎగబాకింద న్నారు. రాష్ట్రం లోని అన్ని కులాల వారికి మేలు చేసే విధంగా కులాలు మతాలు పార్టీ లకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు.అనంతరం ప్రజా సంకల్ప పాద యాత్ర ప్రారంభించి 5ఏళ్లు పూర్తి అయిన సందర్భగా భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్య క్రమం లో తణుకు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్య లో శెట్టి బలిజ సంఘం నాయకులు, సంఘీయులు పాల్గొన్నారు.

పవన్‌ను సీఎం చేసేందుకు కృషి చేద్దాం: జుత్తికి

విశాలాంధ్ర-ఉండి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను మంత్రి చేసేంతవరకు ప్రతి జనసైనికుడు సైనికుల్లా పనిచేయా లని జనసేన ఉండి నియోజకవర్గం నాయకులు జుత్తికి నాగరాజు పిలుపునిచ్చారు. ఉండి వాంద్రం రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ అతిథి గృహంలో ఆదివారం జనసేన నాయకులు శేషపు మణికంఠ ఆధ్వర్యంలో సుమారు 100 జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జుత్తిగ నాగరాజు వారిని జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నేటి పాలకులు నియంత పాలన సాగిస్తూ ప్రశ్నించేవారి గొంతు నొక్కేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.నేటి పాలకులను గద్దిదించేంతవరకు ప్రతి జనసైనికుడు పోరాడాలని కోరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై నేటి పాలకులు ఎన్ని కుట్రలో పన్నిన రాష్ట్ర ప్రజల కోసం ప్రాణాలు అర్పించేందుకు తమ నాయకులు సిద్ధంగా ఉన్నారని, తాటాకు చప్పులకు భయపడేది లేదని హెచ్చరించారు. జనసేన బహిరంగ సభకు స్థలం ఇచ్చినందుకు రోడ్లు విస్తరణ పేరుతో వందల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు. జాతీయ నాయకుల విగ్రహాలను ధ్వంసం చేసి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సెక్యూరిటీని ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి నియంత పాలన చరిత్రలో ఎన్నడూ చూడలేదని, జగన్ ను గద్దె దించి రాష్ట్ర అభివృద్ధిని కాపాడుకోవాలన్నారు. జగన్ పాలనలో అనేక పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి దిగజారిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్మోహన్ రెడ్డి పాలనకి చమర గీతం పాడేందుకు ప్రతి జన సైనికులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి తోట వాసు, యాదవ సంఘం జిల్లా నాయకులు బలరాం, ఉండి మండల ప్రధాన కార్యదర్శి పడమటి త్రిమూర్తులు, గవర అనిల్, విశ్వేశ్వరరావు, లక్ష్మణ్, కుచ్చు శివకృష్ణ, యర్ర రవి, కడప గణేష్, సాయి కృష్ణ, వెజ్ సాయి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : తమ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు.ఆదివారం తాడేపల్లి గుడెం మండలం చినతాడేపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న రైతులు అన్ని రకాలుగా బాగుండాలని రైతులకు పంట దిగుబడి బాగుండాలని తమ ప్రభుత్వం కోరుతుందన్నారు.రైతులను దళారులు, మిల్లర్ల మోసాలకు గురికాకుండా ఆర్ బి కె వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆర్ బి కె లు ఏర్పాటు చేసి రైతుకు విత్తనాలు, ఎరువుల, పురుగు మందులు ,అందించడంతో పాటు సలహాలు,సూచనలు అందించడం జరుగుతుందని, పంట పండిన తరువాత మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ జె వి మురళి మాట్లాడుతూ రైతు పండించే ప్రతి పంట ఈ క్రాప్ చేసి రైతు ఈ కె వై సి కూడా చేసి రైతులు ఎవ్వరూ దళారుల నుండి మోస పోకుండా ఉండటమే కాకుండా , ధ్యానం డబ్బులు అమ్మిన రైతు బ్యాంకు ఖాతాలు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో నూరుశాతం ఈ క్రాప్ , ఈ కె వై సి పూర్తి చేయడం జరిగిందని జెసి తెలిపారు.రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం కు 21 రోజులలో డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ధాన్యం అమ్మే సమయంలో గాని, అమ్మిన తరువాత ఏ మైనా సమస్యలు వస్తే ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కి గాని ,జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కి గాని ఫోన్ చేసి నట్లయితే సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో దాసిరాజు, డిఎం సివిల్ సప్లై టి. శివప్రసాద్, డిఎస్ఓ యన్. సరోజ, డిసిఐ రవికుమార్, డిపిఓ ఎం నాగరాణి, ఎమ్మార్వో అప్పారావు, ఎంపీడీవో వెంకటేష్, అగ్రికల్చర్ ఏడి పి. మురళీకృష్ణ ,తాడేపల్లిగూడెం జడ్పిటిసి ఎం ఆంజనేయులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ప్రభుత్వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి

విశాలాంధ్ర-ఏలూరు: సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం అక్టోబర్ బోల్షివిక్ విప్లవం, లెనిన్ నాయకత్వంలో జార్ చక్రవర్తి సామ్రాజ్యాన్ని కూల్చి రష్యాలో సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా జిల్లాలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ప్రపంచంలో అనేక దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు ఆవిర్భవించాయన్నారు. అదే స్ఫూర్తితో దేశంలో కమ్యూనిస్టు పార్టీ కూడా ఆవిర్భవించిందన్నారు. జిల్లాలోని ఏలూరు కార్పొరేషన్‌తో పాటు మున్సిపల్, పట్టణ, ఏరియా, మండల ప్రాంతాలలో సీపీఐ శ్రేణులు, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని కోరారు.

పారదర్శకంగా పాలన : సూరిబాబు

విశాలాంధ్ర-టి.నరసాపురం: రాష్ట్రంలో అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు తెలిపారు. జగన్ చేసిన ప్రజా సంకల్ప మహా పాదయాత్ర ప్రారంభించి ఐదేళ్లు పూర్తైన సందర్భంగా టి నరసాపురంలో ఆదివారం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీను రాజు, దేవరపల్లి ముత్తయ్య, కాళ్ళిడి సుబ్బారావు, నార్లపాటి వెంకటేశ్వరరావు, అర్జా బాలయ్య పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు

విశాలాంధ్ర-టి నరసాపురం: జగనన్న కాలనీలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్టు జడ్పీటీసీ సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు తెలిపారు. తిరుమల దేవి పేటలో జగనన్న లే-అవుట్‌లో బోరు పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. జగనన్న కాలనీలో మంచి నీటి సౌకర్యంతో పాటు విద్యుత్, సిమెంటు రోడ్లు, డ్రైనేజీ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్టు ఆయన తెలిపారు. దాకారపు సూరిబాబు, ఉమ్మడి తేజ, తోట రామారావు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికలలో అధికారం మాదే

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: వచ్చే ఎన్నికల్లో జనసేన అధికారంలోకి వస్తుందని జనసేన పోలవరం నియోజకవర్గ కన్వీనర్ చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఆదివారం కొయ్యలగూడెంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట సత్యనారాయణ(రవి) అధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా వచ్చిన బాలరాజు మాట్లాడారు. జనసేన పార్టీ నాయకులు చోడి పిండి సుబ్రహ్మణ్యం, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టం దృష్టిలో అందరూ సమానులే

విశాలాంధ్ర-భీమవరం: చట్టం దృష్టిలో అందరూ సమానమేని సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి అన్నారు. మానేపల్లి సూర్యనారాయణ గుప్త అధ్యక్షతన ఆదివారం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి మనిషి కుల, మత వివక్షత లేకుండా రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను గుర్తెరిగి, బాధ్యతలు పాటించాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి న్యూటన్, లోక్ అదాలత్ సభ్యుడు వి.కరుణాకర్ రావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కాగిత వెంకట రమణారావు, గౌరవ అధ్యక్షుడు కనుమూరి సత్యనారాయణ రాజు, వన్‌టౌన్ ఎస్ఐ ఎం.వెంకటేశ్వర రావు, న్యాయవాది సునీల్ కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో స్పందన

విశాలాంధ్ర-ఏలూరు: స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ఉదయం గం.10 గంటల నుంచి 'స్పందన' కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని డివిజనల్, మండల, మున్సిపల్ కార్యాలయాలల్లోను 'స్పందన' కార్యక్రమం యథావిథిగా నిర్వహించబడుతుందన్నారు. ఫిర్యాదుదారులు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్కు ధరించాలని పేర్కొన్నారు.

షష్ఠి ఉత్సవాల నిర్వహణకు శ్రీకారం

విశాలాంధ్ర-ముదినేపల్లి: ముదినేపల్లి మండలం శింగరాయపాలెం-చేవూరు పాలెం సెంటర్లోని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాల నిర్వహణకు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ రాట ఏర్పాటుతో శ్రీకారం చుట్టారు. 28 నుంచి డిసెంబర్ 10 వరకు నిర్వహించే ఈ షష్ఠి ఉత్సవాల ఏర్పాట్ల పనులు నిర్వహించే రాట ఏర్పాటుకు వచ్చిన ఎంపీపీ రామిశెట్టి సత్యన్నారాయణను ఆలయ చైర్మన్ శొంఠి నాగరాజు, సహాయ కమిషనర్ నేల సంధ్య, ట్రస్టు సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు ఎంపీపీతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, పార్టీ మండల అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాసూరి రాధ, నాయకులు నిమ్మగడ్డ భిక్షాలు, జాస్తి చంటి, రంగిశెట్టి కొండ, శీలం రామకృష్ణ, దూసనపూడి లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమ ఫలాలు అందాలి

విశాలాంధ్ర-ముదినేపల్లి: గడప గడపకు సంక్షేమ ఫలాలు అందేలా నాయకులు, కార్యకర్తలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని సింగరాయపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం 97వ రోజుకు చేరుకుంది. అర్హులైన ప్రతివారికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందడంతో అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా ఇచ్చిన ఘనత వైసీపీకే చెందుతుందన్నారు. నియోజకవర్గంలో 33 సచివాలయాలు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం పూర్తి చేసుకుని 34వ సచివాలయం సింగరాయపాలెంలో జరుగుతుందన్నారు. సర్పంచ్ వల్లభనేని లక్ష్మీ, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, పార్టీ మండల అధ్యక్షుడు ఏసుబాబు, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాసూరి రాధ పాల్గొన్నారు.

పవన్ పాలన రావాలి: పత్సమట్ల

విశాలాంధ్ర-ఉంగుటూరు: సుఖ సౌఖ్యాలను వదులుకొని పేద ప్రజల పక్షాన నిలబడిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాలన రావాలని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. ఆదివారం నిడమర్రు మండలం గుణపర్రు గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వీరవాసరం జనసేన పార్టీ నేత గుండా జయప్రకాష్ నాయుడు పాల్గొన్నారు. నిడమర్రు మండల జనసేన పార్టీ ముఖ్య నాయకులు నిమ్మల దొరబాబు, తోట పవన్, మద్దాల ఉమ, ఉపసర్పంచ్ ఇల్లుందుల సురేశ్, వెల్పూరి నరేష్, ప్రసాద్, కళ్యాణ్ ,ముత్యాల కాశీ,జనసేన వీర మహిళలు మద్దాల విజయ లక్ష్మీ పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు పరిసర ప్రాంతాల్లో సొసైటీ ఫర్ విజ్ఞాన స్వయం సమృద్ధి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్వర్యంలో పేదవారికి ఆదివారం పౌష్టిక ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షులు గండగత్తెర సుధాకర్ మాట్లాడుతూ నిరుపేదలకు ఆహార పదార్థాలు పంపిణీ చేయడం, స్వయం ఉపాధి కల్పించడం, డ్రాపౌవుట్ పిల్లలను పాఠశాలలో చేర్పించడం, వికలాంగులకు వృద్ధులకు, సహాయ సహకారాలు అందించడం వంటి కార్యక్రమాలు ఎన్జీవో ద్వారా తలపెట్టామన్నారు. అందులో భాగంగానే సోమవారప్పాడు రోడ్డు పక్కన డేరాలలో నివాసం ఉంటున్న సంచార జాతులను కలిశామన్నారు. ఎస్వీఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి ప్రసాదం శివన్నారాయణ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా వందల వేల మందికి సహాయం చేయాలన్న ఆశయంతో ముందకెళుతున్నామని తెలిపారు.